Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

శనివారం 17-01-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 221 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## రెండు కీలక ప్రాజెక్టులను ప్రారంభించిన సీఎం రేవంత్.. కేటీఆర్ హర్షం



ఆదిలాబాద్ జిల్లా భోరాజ్ మండలం హాతీఘాట్ గ్రామం వద్ద చనాక - కొరాట పంప్ హౌస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ప్రధాన కాలువల నుంచి నీటిని విడుదల చేశారు. అయితే.. ఈ ప్రాజెక్టు ప్రారంభంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ప్రారంభమై, 90% పైగా పనులు పూర్తిచేసుకున్న రెండు ఇరిగేషన్ ప్రాజెక్టులు ఇవాళ ప్రారంభం కావడం సంతోషదాయకమని కేటీఆర్ పేర్కొన్నారు. 0.98 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన ఈ బరాజ్ బీఆర్ఎస్ హయాంలోనే 95% పనులు పూర్తయ్యి, సెప్టెంబర్ 2023లో ట్రయల్ రన్ కూడా అయ్యింది. దీనిలో భాగమైన లిఫ్ట్ ఇరిగేషన్ కాంపొనెంట్‌తో కలిపి, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గల్లోని 89 గ్రామాలకు చెందిన సుమారు 51,000 ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. 2016లో మహారాష్ట్ర ప్రభుత్వంతో అంతర్రాష్ట్ర ఒప్పందం కుదుర్చుకుని మొదలుపెట్టిన ప్రాజెక్ట్ ఇది అని కేటీఆర్ వెల్లడించారు.

2 లో

## వండర్ కిడ్ వరల్డ్ రికార్డ్..

### క్రికెట్ చరిత్రలో వైభవ్ సూర్యవంశీ సరికొత్త అధ్యాయం!



ఐసీసీ పురుషుల అండర్ 19 ప్రపంచ కప్ 2026 తాజాగా స్ట్ అయ్యింది. టోర్నమెంట్‌లో మొదటి మ్యాచ్ భారత యునైటెడ్ స్టేట్స్ జట్టుతో తలపడింది. రెండు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ బులవాయో వేదికగా జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు 25.4 ఓవర్లు మిగిలి ఉండగానే ఏడు

2 లో

## మేడారం లో క్యాబినెట్ స్పెషల్ భేటీ

మేడారం సమ్మక్క--సారలమ్మ జాతరకు తెలంగాణ ప్రభుత్వం విశేష ప్రాధాన్యం ఇస్తోంది. ఈ నెల 18న మేడారం హరిత హోటల్‌లో తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రపంచ ప్రఖ్యాత మేడారం జాతర ఈ నెలాఖరులో ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఈ సమావేశాన్ని అక్కడే నిర్వహించడం ద్వారా గిరిజన సంప్రదాయాలకు, ఆధ్యాత్మిక సంస్కృతికి ప్రభుత్వ మద్దతు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.



ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన ఈ వేడుకకు తెలంగాణ ప్రభుత్వ సంఘీభావాన్ని చాటేలా క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో మంత్రివర్గ సభ్యులు అందరూ ఈ సమావేశానికి హాజరుకానున్నారు.

మేడారం ప్రాంత అభివృద్ధి, జాతర ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత, రహదారులు, తాగునీరు, వైద్య సేవలు వంటి అంశాలపై కూడా ఈ క్యాబినెట్ సమావేశంలో చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. గిరిజన సంస్కృతిని గౌరవిస్తూ, రాష్ట్ర స్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో మేడారం జాతర ప్రతిష్ఠను మరింత పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రత్యేక నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి.

## ఇంటరాగేషన్ ఇంకెంత కాలం?

### సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



2 లో

రాష్ట్రంలో సంచలనవ సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రభాకర్‌రావు ఇంటరాగేషన్ ఇంకెంతకాలం కొనసాగిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇప్పటికే ఆయన్ను రెండు వారాలకు కస్టడీకి అనుమతించామని, ఇంకా అదనపు విచారణ అవసరంలేదని వ్యాఖ్యానించింది. ప్రభాకర్‌రావు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.

# పార్టీ ఫిరాయింపుల కేసు

# స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం

- స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం
- ఇంకెంత ఆలస్యం? స్పీకర్‌ను నిలదీసిన ధర్మాసనం
- రెండు వారాల్లో నిర్ణయం తీసుకోకపోతే కోర్టే చర్యలు
- అఫిడవిట్ దాఖలు చేయాలని స్పీకర్‌కు ఆదేశాలు
- మిగతా ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పష్టం
- ఇదే చివరి అవకాశం తీవ్ర పరిణామాల హెచ్చరిక
- దానం నాగేందర్, కడియం శ్రీహరి, సంజయ్ కేసులు పెండింగ్
- ఆధారాల లేమితో కొన్ని పిటిషన్లు కొట్టివేత
- అభ్యంతరాలుంటే ప్రత్యేక న్యాయ ప్రక్రియకు సూచన

మిగతా 2 లో

తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి అత్యున్నత న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారాన్ని తేల్చేందుకు తగిన సమయం ఇచ్చినా ఇంకా నిర్ణయం తీసుకోకపోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారా.. లేదంటే తామే నిర్ణయం తీసుకోవాలా అని కోర్టు ప్రశ్నించింది. ఈ విషయంలో స్పీకర్‌కు మరో అవకాశం ఇచ్చిన సుప్రీంకోర్టు.. రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకోకపోతే.. తామే నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. రెండు వారాల్లో ఎమ్మెల్యేల అనర్హత వేటుపై స్పీకర్ తీసుకున్న చర్యల అఫిడవిట్ ఇవ్వాలని ఆదేశించింది.



## యువకుడిపై రోకలి బండతో దాడి..!



2 లో

## వామ్మో ఇలా వాడేస్తున్నారేంట్రా.. 5జీ సేవల్లో భారత్ రెండోస్థానం



2 లో

## మద్యం గ్లాస్ కోసం ఘర్షణ.. అన్నను చంపిన తమ్ముడు..



2 లో

## మంగళగిరి ప్రీమియర్ లీగ్ లో నారా లోకేష్

### సంక్రాంతి క్రికెట్ మ్యాచ్ ను వీక్షించిన మంత్రి

ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రారంభమైన , మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 క్రికెట్ పోటీల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



సందడి చేశారు. క్రికెట్ క్రీడా ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.

2 లో

## ఇరాన్‌లో ఏం జరుగుతోంది?.. టెహ్రాన్ దిశగా వెళ్తోన్న అత్యంత శక్తివంతమైన యూఎస్ నౌకలు



2 లో

## అంధ రచయిత్రి నవలను ఆవిష్కరించిన మంత్రి లోకేష్

### వైకల్యాన్ని జయించి స్ఫూర్తిగా నిలిచిన చింతక్రింది సాయిజ్యోతికి మంత్రి అభినందన

అంగవైకల్యాన్ని జయించి మంచి నవలను రచించిన మంగళగిరి 26వ వార్డుకు చెందిన విభిన్న ప్రతిభావంతురాలు చింతక్రింది సాయిజ్యోతి ఐటీ శాఖ మంత్రి లోకేష్ అభినందించారు.

అందురాలు రచించిన 'చేయి వీడని చెలిమి' అనే నవలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో కుటుంబంతో సహా సాయిజ్యోతి మంత్రి నారా లోకేష్ ను కలిశారు. అంధురాలైన సాయిజ్యోతి మొబైల్ లో వాయిస్ ఇన్ పుట్ సాంకేతిక పరిజ్ఞానం సాయంతో రచనలు చేస్తున్నారు. 'చైత్రశ్రీ' కలం పేరుతో కవితాంజలి అనే కవితా సంపుటితో పాటు 'మంచుతాకిన ప్రేమ', 'ఎవరు అతను' అనే నవలలు, సామాజిక స్పృహ కలిగించే కథలు రచించారు. నూతక్కి హైస్కూల్ లో జూనియర్ అసిస్టెంట్ గా ఆమె పనిచేస్తున్నారు. వైకల్యాన్ని జయించి తన ప్రతిభతో యువతరానికి స్ఫూర్తిగా నిలిచిన సాయిజ్యోతిని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ములుగు జిల్లా రద్దు.. వారి ప్రయోజనం కోసమే

### -మంత్రి సీతక్క



2 లో

తెలంగాణలో కొత్త జిల్లాలు, మండలాల ఏర్పాటు అంశం తెర మీదకు వచ్చిన నాటి నుంచి అనేక ఆసక్తికర వార్తలు ప్రచారమవుతున్నాయి. ఈ క్రమంలో ములుగు జిల్లా రద్దు అవుతుందంటూ గత కొంతకాలంగా జోరుగా ప్రచారం సాగుతోంది. దీనిపై తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్పందించారు. ములుగు జిల్లా రద్దు అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆమె ఖండించారు. రేవంత్ సర్కార్ అలాంటి నిర్ణయం తీసుకోబోదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ములుగు జిల్లా ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు కాదని ఆమె తేల్చి చెప్పారు.

## 20న కొత్త అధ్యక్షుడి పేరు ప్రకటించనున్న బీజేపీ



2 లో

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
శనివారం 17-01-2026

# వండర్ కిడ్ వరల్డ్ రికార్డ్..

## క్రికెట్ చరిత్రలో వైభవ్ సూర్యవంశీ సరికొత్త అధ్యాయం!



ఐసీసీ పురుషుల అండర్ 19 ప్రపంచ కప్ 2026 తాజాగా స్ట్ అయ్యింది. టోర్నమెంట్‌లో మొదటి మ్యాచ్ భారత యునైటెడ్ స్టేట్స్ జట్టుతో తలపడింది. రెండు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ బులవాయో వేదికగా జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు 25.4 ఓవర్లు మిగిలి ఉండగానే ఏడు వికెట్ల తేడాతో యునైటెడ్ స్టేట్స్ జట్టుపై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ విఫలమైన మనోడు నయా చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్ వైభవ్ మొత్తం నాలుగు బంతులను ఎదుర్కొని, రెండు పరుగులు మాత్రమే చేశాడు.

చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ ..ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ పరుగుల వరద పారించకపోయినా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఐసిసి అండర్–19 ప్రపంచ కప్‌లో ఆడిన ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ నిలిచాడు. USAతో జరిగిన ఈ మ్యాచ్‌లో వైభవ్ మైదానంలోకి దిగినప్పుడు, అతని వయస్సు 14 సంవత్సరాల 294 రోజులు మాత్రమే. వైభవ్ సూర్యవంశీ కంటే ముందు ఈ ప్రపంచ రికార్డు కెనడా ఆటగాడు నితీష్ కుమార్ పేరిట ఉంది. నితీష్ కుమార్ 15 సంవత్సరాల 245 రోజుల వయసులో ఐసీసీ పురుషుల అండర్–19 ప్రపంచ కప్‌లో ఆడాడు. భారత సంతతికి చెందిన ఇతను కెనడా తరఫున ఆ మ్యాచ్‌లో బరిలోకి దిగాడు. ఆ టైంలో కెనడా తరఫున ఆడటమే కాకుండా, ఆ జట్టుకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. ఆ ప్లేయర్ ప్రస్తుతం యునైటెడ్ స్టేట్స్ జాతీయ జట్టు తరఫున ఆడుతున్నాడు. అతను 2024 -20 ప్రపంచ కప్‌లో కూడా భాగంగా ఉన్నాడు.

# ఇంటరాగేషన్ ఇంకెంత కాలం? సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

రాష్ట్రంలో సంచలనవ సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రభాకర్‌రావు ఇంటరాగేషన్ ఇంకెంతకాలం కొనసాగిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇప్పటికే ఆయన్ను రెండు వారాలకు కస్టడీకి అనుమతించామని, ఇంకా అదనపు విచారణ అవసరంలేదని వ్యాఖ్యానించింది. ప్రభాకర్‌రావు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్‌రావుకు ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని ప్రభుత్వం తరపున లాయర్ సిద్ధార్థ్ లూథ్రా వాదించారు. దీంతో ముందస్తు బెయిల్ ఇచ్చినంత మాత్రాన ఆయన్ని పిలవకుండా ఉండలేరు కదా..? మీ పర్పస్ పూర్తయిందా లేదా? ప్రభాకర్‌రావును మళ్లీ జైల్లో పెట్టాలనుకుంటున్నారా..? అని జస్టిస్ నాగరత్న ప్రశ్నించారు. అయితే ఈ కేసు దర్యాప్తులో న్యాయపరమైన అంశాలు ముడిపడి ఉన్నాయని, ప్రభుత్వ వాదనను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. తదుపరి విచారణను మార్చి 10వ తేదీకి వాయిదా వేసింది. ప్రస్తుతం నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.

# మంగళగిరి ప్రీమియర్ లీగ్ లో నారా లోకేష్ సంక్రాంతి క్రికెట్ మ్యాచ్ ను వీక్షించిన మంత్రి

మొదటి పేజీ తరువాయి

అనంతరం ఎంపీఎల్–4లో భాగంగా 27వ రోజు, మూడో రౌండ్ ఆఖరి మ్యాచ్ లో వల్లభనేని వెంకట్రావ్ యూత్, విక్కీ 11 జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ టాస్ వేశారు. కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను మంత్రి ఉత్సాహపరిచారు. వల్లభనేని వెంకట్రావ్ యూత్ జట్టు టాస్ నెగ్గి బ్యాటింగ్ ను ఎంచుకుంది. అనంతరం ఇరు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ ను మంత్రి లోకేష్ వీక్షించారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు పలువురు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున స్థానిక ప్రజానీకం పాల్గొన్నారు.



# పార్టీ మార్పు వార్తలపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ క్లారిటీ

పార్టీ మార్పు వార్తలపై బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ‘తెలంగాణ ప్రజలను పట్టపగలే మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. ఆ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైంది. ఆ ప్రజాగ్రహం నుండి తప్పించుకోవడానికి యధావిధిగా మరో అటెన్షన్ డైవర్షన్ కుట్రకు తెరలేపారు. నా మీద సామాజిక మాధ్యమాల్లో పార్టీ మారుతున్నాను అంటూ ఫేక్ న్యూస్ ప్రచారం చేయిస్తున్నారు. ఈ వార్తలను ప్రచారం చేయడం ఆపకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటాను. మళ్లీ గుర్తు చేస్తున్నా.. తెలంగాణలో అన్ని వర్గాల భవిష్యత్తు బీఆర్ఎస్‌తోనే భద్రంగా ఉంటదని నేను, ఆ పార్టీ అధికారంలో లేనప్పటికీ, అందులోనే చేరాను. నేటి సీఎం రేవంత్ రెడ్డి, నాడు ఎన్ని ఆఫర్లు ఇచ్చినా నా నిర్ణయాన్ని మార్చుకోలేదు. కేసీఆర్ నాయకత్వంలో పోరాడి సాధించుకున్న తెలంగాణను ఈ దోపిడీ కాంగ్రెస్ చెర నుండి విముక్తి చేసి, మళ్లీ అభివృద్ధి పథంలో పరిగెత్తించే ప్రస్థానంలో మడమ తిప్పేది లేదు. ఇప్పటికే తెలంగాణ చాలా నష్టపోయింది. తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే కొన్ని తరాలు నాశనం అవుతాయి’ అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# యువకుడిపై రోకలి బండతో దాడి..!



పండగ వేళ నర్సంపేట నియోజక వర్గంలోని చెన్నరావుపేట మండలంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. రోకలి బండతో యువకుడిపై మండల కేంద్రానికి ఆనుకుని ఉన్న ఈర్యా తండా చెందిన దంపతులు దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలైన ఘటన ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. చెన్నరావుపేట మండల కేంద్రానికి చెందిన గణేష్ మద్యం కోసం మరో ఇద్దరితో కలిసి ఈర్యా తండాకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఈర్యా తండాలో ఓ బెల్ట్ షాపుకు వెళ్ళి మద్యం సేవించినట్లు సమాచారం. ఈ క్రమంలో మరలా మద్యం (బీర్లు) కావాలని కోరినట్లు స్థానికులు చెబుతున్నారు.

స్టాక్ లేదని చెప్పడంతో వాగ్వాదం మొదలైనట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా..బెల్ట్ షాపు నిర్వాహకురాలైన మహిళతో గొడవ పెట్టుకోవడంతోనే దాడి ఘటన జరిగినట్లు మరో చర్చ జరుగుతోంది. సదరు బెల్ట్ షాపు నిర్వాహకురాలైన మహిళతో యువకులు వాగ్వాదం పెట్టుకోవడంతో గొడవ పెద్దదైనట్లు సమాచారం. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో యువకులపై సదరు దంపతులు దాడికి పాల్పడ్డారు. రోకలి బండతో దాడి చేయడంతో గణేష్ అనే యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో గణేష్‌ని హన్మకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసుల విచారణ అనంతరం దాడికి గల అసలు కారణం తేలనుంది.

# ప్రధానమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు.. ఫిర్యాదు చేసిన స్థానికులు

మక్తల్ పట్టణంలోని వాట్సప్ గ్రూపులలో శుక్రవారం ఉదయం ఓ వ్యక్తి భారత ప్రధాని మోదీని దూషిస్తూ ఒక పోస్టు చేశాడు. ఇందులో మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేశాడు. ఇట్టి విషయమై పట్టణానికి చెందిన కొందరూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఆ వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏవైనా విమర్శలు ఉంటే సరళమైన భాషలో స్పందించాలి గాని ఒక దేశ ప్రధానిని ఈ విధంగా కామెంట్ చేయడం ఏంటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పార్టీ ఫిరాయింపుల కేసు స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ ధర్మాసనం శుక్రవారం ఈ కేసుపై విచారణ చేపట్టింది. ఈ క్రమంలో స్పీకర్ తరఫు న్యాయవాది.. ఇప్పటివరకు స్పీకర్ ఏడుగురు ఎమ్మెల్యేలకు సంబంధించిన పిటిషన్లపై తీసుకున్న చర్యలను కోర్టుకు విన్నవించారు. మిగతా వారిపై నిర్ణయం తీసుకోకపోవడంతో ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో మిగతా వారిపై 2 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

ఈ క్రమంలో స్పీకర్ తరఫు న్యాయవాది.. మిగతా ముగ్గురు ఎమ్మెల్యేల విచారణ పూర్తి చేసేందుకు 4 వారాల సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీంతో ఇప్పటికే స్పీకర్‌కు చాలా సమయం ఇచ్చామని, ఇదే చివరి అవకాశం అని స్పష్టం చేసింది. ఇంకా ఆలస్యం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించింది. స్పీకర్ రెండు వారాల్లోగా ఒక అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది.

అందులో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి తీసుకున్న చర్యలు, పురోగతిని వివరించాలని సూచించింది. రెండు వారాల తర్వాత తదుపరి విచారణ జరగనుంది. మిగిలిన కేసుల్లో స్పష్టమైన పురోగతి కనిపిస్తే, అదనపు సమయం గురించి తర్వాత ఆలోచిస్తామని సుప్రీంకోర్టు బదులిచ్చింది.

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల్లో.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, సంజయ్‌లపై అనర్హత పిటిషన్లపై ఇంకా నిర్ణయం వెలువడలేదు. ఇతర కేసుల్లో, పార్టీ మారినట్లు సరైన ఆధారాలు లేకపోవడంతో స్పీకర్ వారి పిటిషన్లను కొట్టివేశారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయాలలోని లోపాలను ఈ దశలో తాము పరిశీలించలేమని కోర్టు స్పష్టం చేసింది. ఏవైనా అభ్యంతరాలు ఉంటే, ప్రత్యేక న్యాయ ప్రక్రియల ద్వారా లేవనెత్తాలని సూచించింది.

# ములుగు జిల్లా రద్దు.. వారి ప్రయోజనం కోసమే అంటూ మంత్రి సీతక్క ఘాటు వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీయే ములుగు జిల్లా ఏర్పాటు కోసం ఎంతో పోరాడిందని, అలాంటిది తామే ఎందుకు రద్దు చేస్తామని మంత్రి సీతక్క ప్రశ్నించారు. “ములుగు జిల్లా రద్దు అవుతుందనే ప్రచారాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ములుగు జిల్లా ఏర్పాటు కోసం పోరాడింది మేమే“ అని ఆమె అన్నారు.



గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసినప్పుడు శాస్త్రీయంగా ఆలోచించలేదని మంత్రి సీతక్క ఆరోపించారు. పరిపాలన సౌలభ్యం, ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండానే జిల్లాల సరిహద్దులను నిర్ణయించారని ఆమె విమర్శించారు. దీనివల్ల సరిహద్దు గ్రామాల్లోని ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఉదాహరణకు, ములుగు జిల్లాలోని ఒక మండలంలో ఐదు గ్రామాలు పక్కనే ఉన్న భూపాలపల్లి జిల్లా పరిధిలోకి వస్తున్నాయని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. దీనివల్ల ప్రభుత్వ సేవలు పొందడంలో గందరగోళం, ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆమె వివరించారు. ఒక మండలం మొత్తం ఒకే జిల్లాలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. రెవెన్యూ, పోలీస్ సరిహద్దులు ఒకేలా ఉండాలని భావిస్తారు. కానీ గత ప్రభుత్వం ఆ సూత్రాన్ని పాటించలేదని మంత్రి తెలిపారు.

దీనివల్ల సరిహద్దు గ్రామాల్లోని ప్రజలు రెండు జిల్లాల కలెక్టరేట్లకు తిరగాల్సి వస్తోందని, ప్రజా ప్రతినిధులు కూడా అభివృద్ధి సమీక్ష సమావేశాలకు హాజరుకావడంలో, నిర్వహించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా సరిహద్దుల్లో పరిపాలనను మెరుగుపరచడానికి శాస్త్రీయంగా చిన్నపాటి మార్పులు చేస్తామని మాత్రమే చెప్పారని మంత్రి గుర్తు చేశారు. ములుగు జిల్లా ఏర్పాటుతో సంతోషంగా లేని కొందరు వ్యక్తులే, జిల్లా రద్దు అవుతుందని పుకార్లు పుట్టిస్తున్నారని ఆమె ఆరోపించారు.

ప్రజలు ఇలాంటి తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ములుగు అభివృద్ధికి వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని, జిల్లా యథాతథంగా కొనసాగుతుందని ఆమె పునరుద్ఘాటించారు. “ములుగు జిల్లా ఎక్కడికీ పోదు. ఇక్కడే ఉంటుంది, అభివృద్ధిలో ముందుంటుంది“ అని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# రెండు కీలక ప్రాజెక్టులను ప్రారంభించిన సీఎం రేవంత్.. కేటీఆర్ హర్షం

ఆదిలాబాద్ జిల్లా భోరాజ్ మండలం హాతీఘాట్ గ్రామం వద్ద చనాక – కొరాట పంప్ హౌస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ప్రధాన కాలువల నుంచి నీటిని విడుదల చేశారు. అయితే.. ఈ ప్రాజెక్టు ప్రారంభంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ప్రారంభమై, 90% పైగా పనులు పూర్తిచేసుకున్న రెండు ఇరిగేషన్ ప్రాజెక్టులు ఇవాళ ప్రారంభం కావడం సంతోషదాయకమని కేటీఆర్ పేర్కొన్నారు. 0.98 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన ఈ బరాజ్ బీఆర్ఎస్ హయాంలోనే 95% పనులు పూర్తయ్యి, సెప్టెంబర్ 2023లో ట్రయల్ రన్ కూడా అయ్యింది. దీనిలో భాగమైన లిఫ్ట్ ఇరిగేషన్ కాంపొనెంట్‌తో కలిపి, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లోని 89 గ్రామాలకు చెందిన సుమారు 51,000 ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. 2016లో మహారాష్ట్ర ప్రభుత్వంతో అంతర్రాష్ట్ర ఒప్పందం కుదుర్చుకుని మొదలుపెట్టిన ప్రాజెక్ట్ ఇది అని కేటీఆర్ వెల్లడించారు.



మరోవైపు జగిత్యాల జిల్లాల్లోని గోదావరి నదిపై నిర్మించిన సదర్‌మాట్ బ్యారేజ్‌ను కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. దీనిపైనా కేటీఆర్ స్పందిస్తూ.. ‘ఈ ప్రాజెక్ట్ నీటి నిల్వ సామర్థ్యం 1.58 టీఎంసీలు. కేసీఆర్ హయాంలోనే 90% ప్రాజెక్టు పూర్తయ్యింది. నిర్మల్, జగిత్యాల జిల్లాల్లోని 18,000 ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తుంది. కేసీఆర్ పాలనలో తెలంగాణ దశాబ్ది (2014–2023), నెర్రెలుబారిన ఈ నేలను దేశానికి ధాన్యాగారంగా మార్చింది’ అని కేటీఆర్ పేర్కొన్నారు.

# స్పోర్ట్స్ హాస్టల్‌లో ఇద్దరు మైనర్ అమ్మాయిలు ఆత్మహత్య





కేరళలో ఇద్దరు మైనర్ అమ్మాయిలు ఆత్మహత్య చేసుకున్నారు. కొల్లాంలో ఉన్న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హాస్టల్ రూమ్‌లో వాళ్లు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. గురువారం ఈ ఘటన జరిగింది. ఆ టీనేజ్ అథ్లెట్లు శాయ్ హాస్టల్‌లో శిక్షణ పొందుతున్నారు. ఒకరు కోచికోడ్, మరొకరు తిరువనంతపురంకు చెందినవారు. ఓ అమ్మాయి 12వ తరగతి చదువుతున్నది. ఆమె అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతోంది. మరో అమ్మాయి 10వ తరగతి చదువుతోంది. ఆమె కబడ్డీలో శిక్షణ పొందుతున్నది.

తెల్లవారుజామున 5 గంటల ఆ ఇద్దరు అమ్మాయిలు మరణించిన వార్త బయటకు వచ్చింది. మార్నింగ్ ట్రైనింగ్ సెషన్‌కు రాకపోవడంతో వారి గురించి ఆరా తీశారు. రూమ్ డోరు ఎంతకీ తెరువకపోవడంతో.. హాస్టల్ అధికారులు డోర్‌ను ఓపెన్ చేశారు. సీలింగ్ ఫ్యాన్‌కు ఇద్దరు ఉరి వేసుకున్నారు. కొల్లాం ఈస్ట్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఏ కారణం చేత ఆత్మహత్య చేసుకున్నారో తెలియడం లేదు.

ఈ ఘటన పట్ల దర్యాప్తు చేపడుతున్నట్లు కొల్లామ్ సిటీ పోలీసు కమీషనర్ కిరణ్ నారాయణన్ తెలిపారు. రూమ్‌లో ఎటువంటి సూసైడ్ నోట్ కూడా దొరకలేదు.

# వామ్మో ఇలా వాడేస్తున్నారేంట్రా.. 5జీ సేవల్లో భారత్ రెండోస్థానం

భారత టెలికాం రంగం వేగంగా అభివృద్ధి చెందింది. 5జీ సేవలు ప్రారంభమై కేవలం మూడు ఏళ్లకే ఈ సాంకేతికత కోట్లాది మంది వినియోగదారుల దైనందిన జీవితంలో భాగమైంది. 5జీ విస్తరణలో భారత్ కీలక మైలురాళ్లకు చేరుకున్నట్లు ప్రభుత్వ గణాంకాలు, పరిశ్రమ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశంలో 5జీ వినియోగదారుల సంఖ్య 40 కోట్లను దాటింది. దీంతో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద 5జీ వినియోగదారుల దేశంగా భారత్ నిలిచింది. మొదటి స్థానంలో చైనా కొనసాగుతోంది. చైనాలో రూ.100 కోట్లకు పైగా 5జీ వినియోగదారులు ఉన్నారు. భారత్ తర్వాత అమెరికా, యూరోప్, జపాన్ ఉన్నాయి. ఈ సంఖ్యలు భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న 5జీ మార్కెట్లలో ఒకటిగా మారిందని సూచిస్తున్నాయి. గతంలో 2025 చివరికి దాదాపు 39.4 కోట్ల మంది వినియోగదారులు పెరుగుతారని అంచనా వేయగా.. ఆ అంచనాలను తలకిందులు చేసింది.




భారత్‌లో 5జీకి బలమైన పునాది 2022 అక్టోబర్‌లో పడింది. ఇండియా మొబైల్ కాంగ్రెస్ ప్రారంభోత్సవంలో ప్రధాని నరేంద్ర మోడీ 5జీ సేవలను అధికారికంగా ప్రారంభించారు. వేగవంతమైన ఇంటర్నెట్, డిజిటల్ ఇండియా లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడం దీని ప్రధాన ఉద్దేశ్యం. ఆ సమయంలో రిలయన్స్ జియో, భారతి ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా సంస్థలు 5జీలో సేవలు ప్రజల్లోకి తీసుకొచ్చాయి. టెలికాం కంపెనీలలో ముందుగా రిలయన్స్ జియో తన జియో ట్రూ 5జీ సేవలను వాణిజ్యంగా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆ వెంటనే భారతి ఎయిర్‌టెల్ 5జీ ప్లస్ సేవలను ప్రారంభించింది. వొడాఫోన్ ఐడియా మాత్రం నిధుల సమీకరణ, నెట్‌వర్క్ అభివృద్ధి తర్వాత 2024లో 5జీ రంగంలోకి అడుగుపెట్టి, 2025లో విస్తరణకు ప్రణాళికలు వేసింది. ఈ క్రమంలో కొత్త టవర్లు, ఫైబర్ నెట్‌వర్క్, ఆధునిక సాంకేతిక వ్యవస్థలపై కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టాయి. భారత్‌లో 5జీ వేగంగా విస్తరించడానికి ప్రధాన కారణం అందుబాటు ధరలే. ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో మొబైల్ డేటా ఖర్చు చాలా తక్కువ. 5జీ సేవలకూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఇటీవల ధరలు కొంత పెరిగినా, పెద్ద దేశాల్లో భారత్ డేటా చౌకగా లభించే దేశంగానే ఉంది.

# మద్యం గ్లాస్ కోసం ఘర్షణ.. అన్నను చంపిన తమ్ముడు..


పండగ పూట హైదరాబాద్ నాచారంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మద్యం సేవించే క్రమంలో జరిగిన చిన్న గొడవ అన్నదమ్ముల మధ్య ఘర్షణకు దారి తీసింది. మద్యం గ్లాస్ విషయంలో మొదలైన వాగ్వాదం తీవ్రస్థాయికి చేరడంతో తమ్ముడు అన్నపై దాడికి పాల్పడ్డాడు. అంతటితో ఆగకుండా కోపోద్రిక్తుడైన తమ్ముడు అన్నను మూడో అంతస్తుపై నుంచి తోసేయడంతో అన్నకు తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలిస్తుండగా.. మర్గమధ్యంలో మృతి చెందారు. సమాచారం అందుకున్న నాచారం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడు స్టీఫెర్డ్ రోహన్ సాయర్స్ (30), నిందితుడు లేనర్డ్ లయనెల్ సాయర్స్ (28)గా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనకు కారణమైన తమ్ముడు సాయర్స్‌ని పోలీసులు అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది.

# ఇరాన్‌లో ఏం జరుగుతోంది?.. టెహ్రాన్ దిశగా వెళ్తోన్న

## అత్యంత శక్తివంతమైన యూఎస్ నౌకలు

ఇరాన్‌పై దాడి విషయంలో అమెరికా వెనక్కి తగ్గినట్లుగా వార్తలు వచ్చాయి. సౌదీ అరేబియా, ఖతార్ మధ్యవర్తిత్వంతో ట్రంప్ వెనకడుగు వేసినట్లుగా అంతర్జాతీయ మీడియాలో కథనాలు చక్కర్లు కొట్టాయి. అమెరికా సైన్యాన్ని వెనక్కి రమ్మని చెప్పినట్లుగా వార్తలు వినిపించాయి. దీంతో ఇరాన్ గగనతలాన్ని తెరిచినట్లుగా వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ ఈ వార్తలు ఎంత వరకు నిజమో అర్థం కావడం లేదు. తాజాగా ఇరాన్ దిశగా యూఎస్ఎస్ అబ్రహం లింకన్ నౌకతో పాటు మరో రెండు అత్యంత శక్తివంతమైన నౌకలు వెళ్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం యూఎస్ఎస్ అబ్రహం లింకన్ నౌక దక్షిణ చైనా సముద్రం నుంచి మధ్యప్రాచ్యానికి పయనిస్తోంది. అలాగే నార్ఫోక్ జలాంతర్గామి, శాన్ డియాగో ఎల్పీడీ–22 క్షిపణి ప్రయోగ నౌక వెళ్తున్నట్లుగా సమాచారం. ఇరాన్‌లో ఉద్రిక్తతలను అణిచివేసేందుకు ఈ మూడు వెళ్తున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. గత కొద్ది రోజులుగా ఇరాన్ అట్టుడుకుతోంది. ఖమేనీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనకారులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. దీంతో భద్రతా దళాలు కాల్పులకు తెగబడ్డారు. దీంతో 3 వేల మంది నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ సంఖ్య అంతకంటే ఎక్కువగానే ఉంటుందని చెబుతున్నారు. అయితే నిరసనకారులపై కాల్పులు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ట్రంప్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో యుద్ధ నౌకలు ఇరాన్ వైపు వెళ్తున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి.

# 20న కొత్త అధ్యక్షుడి పేరు ప్రకటించనున్న బీజేపీ



భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడు రానున్నారు. ఈనెల 19వ తేదీ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. 20వ తేదీన పార్టీ కొత్త అధ్యక్షుడి పేరును ప్రకటించనున్నారు. బీజేపీ జాతీయ రిటర్నింగ్ ఆఫీసర్ కే లక్ష్మణ్ ఆ ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్‌ను రిలీజ్ చేశారు. జనవరి 19వ తేదీన మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల మధ్య నామినేషన్ దాఖలు చేసుకోవాలి. ఇక సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య నామినేషన్ విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పించారు. ఒకవేళ అవసరం అయితే పోలింగ్ 20వ తేదీన నిర్వహించనున్నారు. ఆ రోజే కొత్త అధ్యక్షుడి పేరును ప్రకటిస్తామన్నారు. అయితే పార్టీ వర్గాల ప్రకారం ప్రస్తుతం బీజేపీ జాతీయ తాత్కాలిక అధ్యక్షుడిగా ఉన్న నితిన్ నబిన్ ఆ పదవిని గెలుచుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. జేపీ నడ్డా స్థానంలో నబిన్ ఆ బాధ్యతలు చేపట్టే ఛాన్సు ఉన్నది. నితిన్ నబిన్‌కు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా అండ ఉన్నది.

# యాదగిరిగుట్టలో వైభవంగా ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ



యాదగిరిగుట్ట, జనవరి 16 ఇది కద నిజం: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో శుక్రవారం ఆండాళ్ అమ్మవారి ఊంజలి సేవోత్సవం కన్నులపండువగా సాగింది. 2026, జనవరి 16వ తేదీ శుక్రవారం పురస్కరించుకుని, పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ అర్చకులు ఈ విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం వేళలో అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, విశేష ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తుల కోలాహలం నెలకొంది. ఊరేగింపుగా వస్తున్న అమ్మవారికి మహిళా భక్తులు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని ప్రధాన ఆలయంలోని అద్దాల మండపంలో అధిష్టింపజేసి, వేద మంత్రోచ్ఛారణల మధ్య ఊంజల్ సేవోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పునీతులయ్యారు.

# గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

ఇది కద నిజం: బాలానగర్ మండలం ఉడిత్యాల గ్రామ పంచాయతీ ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థి సక్కర శ్రీధర్ గౌడ్ ఘన విజయం సాధించారు. ఈ నేపథ్యంలో జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి నివాసంలో సక్కర శ్రీధర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.



ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఉడిత్యాల గ్రామ సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సక్కర నవీధర్, సక్కర సాయి ధర్, శేఖర్, శంకర్, రామకృష్ణ, యాదయ్య, లింగం యాదవ్, లింగం యాదవ్, బోయ కృష్ణ, రాజశేఖర్, నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తిభావం తోనే శాంతి సౌభాగ్యం

## మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్



ఇది కద నిజం: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కోట్య తండాలో మత్రాల్ గద్దె వద్ద జరిగిన పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్, జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్యా నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావంతో ముందుకు సాగాలన్నారు. దుర్వాసనలకు దూరంగా ఉండి క్రమశిక్షణ యుతమైన జీవితం గడపాలని సూచించారు. ప్రకృతి ఆరాధుకులైన గిరిజన బిడ్డలు ఆదర్శనీయమైన జీవనం అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు తేజావత్ రవీందర్ , బాల్ని మాణిక్యం ,కోటియా తండా సర్పంచ్ తేజావత్ బాలాజీ ,ఉపసర్పంచ్ గణేష్ లు పాల్గొన్నారు.

# ఫసల్వాది గ్రామంలో సంక్రాంతి వేడుకలు

## గుండిగారి ప్రవీణ్ ఆధ్వర్యంలో పతంగుల పంపిణీ


ఇది కద నిజం: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఫసల్వాది గ్రామంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు గుండిగారి ప్రవీణ్ ఆధ్వర్యంలో గ్రామంలోని చిన్నపిల్లలకు పతంగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫసల్వాది గ్రామ సర్పంచ్ పూలంగారి హరి ప్రసాద్, ఉప సర్పంచ్ పులకంటి మల్లేశం పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు పూలంగారి రమేష్, గుండిగారి యాదగిరి, చెర్లగూడెం మల్లేశం తదితరులు హాజరై చిన్నారులకు పతంగులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు, పిల్లలకు చైనా మాంజా వినియోగించకూడదని, దాని వల్ల మనుషులు, పక్షులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నాయని అవగాహన కల్పించారు. సురక్షితంగా పండుగలను జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు.



# జీ.వీ.పి పాయింట్ వద్ద రంగోలీ

ఇది కద నిజం: మూసాపేట 257 వార్డ్ లోని హెచ్ .పి రోడ్ లో జీ.వి పి పాయింట్ వద్ద ఈరోజు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ఈరోజు జిహెచ్ఎంసి ప్రవేశపెట్టిన ప్రత్యేక కార్యక్రమం లో బాగంగా పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం రంగోలి డిజైన్‌లు మరియు మొక్కల పెంపకం ద్వారా అన్ని GVPలలో స్వచ్ఛతను ప్రోత్సహించడానికి అందరూ పాల్గొనేలా వారికి అవగాహన కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్ .ఏలు సుభాష్ గౌడ్ ,వీరస్వామి రాంకీ సూపర్ వైజర్ సతీష్ ,మరియు ఆర్.పి లు కనకమహాలక్ష్మి ,స్వాతి శానిటేషన్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ ఉనికి కోసం శాంతి ర్యాలీ



సికింద్రాబాద్, జనవరి 16 ఇది కద నిజం: సికింద్రాబాద్ నియోజకవర్గ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి, ఆ ప్రాంతాన్ని ప్రత్యేక మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని అడ్డగుట్ట, మెట్టుగూడ, తార్నాక, సీతాఫలమండి, మరియు బౌద్ధనగర్ మున్సిపల్ డివిజన్లకు చెందిన బి.ఆర్.ఎస్. నాయకులు, కార్పొరేటర్లు, మహిళా నేతలు, ఉద్యమకారులు మరియు పోలింగ్ బూత్ కమిటీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కోరారు. చారిత్రాత్మక నేపథ్యం ఉన్న సికింద్రాబాద్ ప్రాంతం యొక్క ప్రత్యేక గుర్తింపును కాపాడుకోవడానికి "సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషను ఏర్పాటు ఆవశ్యకమని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 17వ తేదీ ఉదయం 9:30 గంటలకు ప్రతి ఒక్కరూ సికింద్రాబాద్ చేరుకోవాలని పద్మారావు గౌడ్ సూచించారు. ఈ శాంతి ర్యాలీ క్లాక్ టవర్ నుండి ప్రారంభమై పాట్నీ, ప్యారడైస్ మీదుగా ఎం.జి. రోడ్డు వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ ర్యాలీ ద్వారా సికింద్రాబాద్ ఉనికిని చాటిచెప్పాలని, ప్రాంతీయ ప్రయోజనాల కోసం అందరూ ఏకతాటిపైకి వచ్చి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన ముఠా అరెస్ట్!

- ధరణి, భూభారతి కుంభకోణం
- 15 మంది నిందితుల అరెస్ట్,మరో 9 మంది పరారీ
- 3.90 కోట్ల మోసం బయటపెట్టిన పోలీసులు!
- ధరణి వెబ్‌సైట్ ఎడిట్ చేసి కోట్ల రూపాయల స్వాహా!

ఇది కద నిజం: రాష్ట్రంలో సంచలం సృష్టించిన జనగామ, యాదాద్రి జిల్లాల్లో ధరణి, భూభారతీ రిజిస్ట్రేషన్లలో 3.90కోట్ల రూపాయల కుంభకోణంలో ప్రభుత్వ అదాయానికి గండి కొట్టిన మొత్తం ముఠాలోని 15 మందిని జనగామ పోలీసులు అరెస్టు చేయగా, మరో తొమ్మిది మంది ప్రస్తుతం పరారీలో వున్నారు. ఈ ముఠా సభ్యుల నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నవి 63.19 లక్షల నగదు, బ్యాంక్లో 1లక్ష రూపాయలు, సుమారు ఒక కోటి రూపాయల విలువైన ఆస్తి పత్రాలు, ఒక కారు, రెండు ల్యాప్ టాప్లు, ఐదు డెస్క్ టాప్ కంప్యూటర్లు, 17 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు అరెస్టు చేసిన వారిలో: 1.పసునూరి బసవ రాజు, వయసు: 32 సంవత్సరాలుఇ యాదాద్రి జిల్లా. 2. జెల్లా పాండ, వయసు: 46 సంవత్సరాలు, యాదాద్రి జిల్లా. 3.మహేశ్వరం గణేష్ కుమార్, వయసు: 39 సంవత్సరాలుఇయాదాద్రి జిల్లా.4 ఈగజులపాటి శ్రీనాథ్ వయసు: 35 సంవత్సరాలు, జనగామ.5. యెనగంధుల వెంకటేష్, జనగామ.6 కోదురి శ్రావణ్ వయసు: 35 సంవత్సరాలు, జనగామ.7. కొలిపాక సతీష్ కుమార్ వయసు: 36 సంవత్సరాలు, కొడకండ్ల (ఎం), జనగామ.8 తడూరి రంజిత్ కుమార్ వయసు 39 సంవత్సరాలు, నర్మెట్ట, జనగామ. 9. దుంపల కిషన్ రెడ్డి, వయసు: 29 సంవత్సరాలు, ఆత్మకూర్ (ఎం), యాదాద్రి జిల్లా,10 దశరథ మేఘావత్ వయసు: 28 సంవత్సరాలుతురుపల్లి. 11. నారా భాను ప్రసాద్, వయసు: 30 సంవత్సరాలు, యాదగిరిగుట్ట,12. గొపగాను శ్రీనాథ్, వయసు: 32 సంవత్సరాలు, శివ కుమార్, వయస్సు 33, అమంగల్, నల్లగొండ.13 అలేటి నాగరాజు, వయస్సు 32, యాదాద్రి జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ ఈ కుంభకోణంలో ప్రధాన నిందితులైన పసునూరి బసవరాజు, జెల్లా పాండు ఇరువురు యాదాద్రి-భువనగిరి జిల్లా యాదగిరి గుట్టలో అన్లైన్ సర్వీస్ నిర్వహించేవారు ఇందులో నిందితుల్లో ఒకడైన గణేష్ తనకు తాను అన్లైన్ సెంటర్లతో పరిచయం చేసుకోని చెల్లించాల్సన మొత్తాన్ని ఏన్.ఆర్.ఐ ఖాతా పే చేస్తానని చెప్పి రైతుల నుండి మొత్తం డబ్బులను మీ సేవ వ్యక్తుల ద్వారా వసూలు చేయించి అట్టి వసూలు చేసిన డబ్బు నుండి అన్లైన్ సర్వీస్ వ్యక్తులకు మరియు మద్యవర్తులకు కమిషన్ చొప్పున డబ్బు అందజేస్తూ ఇ చాలాన్ని ప్రధాన నిందితుడుకి పంపిచేవాడు. ఇలా వచ్చిన చలాన్లను బసవరాజు అట్టి ధరణీ/భూభారతీ వెబ్సైట్లో ఇన్స్పెక్ట్ " ఎడిట్ అప్లికేషన్ ఉపయోగించి చాలన్ రుసుము తగ్గించేవాడు. అనంతరం అట్టి ఛలాన్ను మొబైల్ ద్వారా ఎడిట్ చేసి తిరిగి రైతులకు పంపేవాడు.



ఇదే క్రమంలో నిందితులు మొబైల్ అప్లికేషన్ను ఉపయోగించి నిందితులు ప్రభుత్వానికి చెల్లించిన రుసుము కు సంబంధించి వెబ్సైట్లో జారీ అయిన రసీదులను చెల్లించాల్సిన దాని కంటే తక్కువగా మార్పు చేసి అనంతరం మార్పు చేసిన రుసుమును మాత్రమే ప్రభుత్వానికి చెల్లించిన నకిలీ చలాన్లను స్థానిక యం.ఆర్.ఓ/ రిజిస్ట్రేషన్ కార్యాలయములో మద్యవర్తుల ద్వారా సమర్పిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొదుతూ మోసాలకు పాల్పడేవారు. ఈ విధంగా ప్రధాన నిందితులు ఇద్దరు సులభంగా డబ్బు సంపాదించడానికి అలవాటు పడి కావున జనగామ, యాదాద్రి జిల్లాల్లో మీ సేవ, ఆన్లైన్ సర్వీసులు, మద్యవర్తుల వద్ద నమోదు కావాల్సిన ధరణీ, భూ భారతి రిజిస్ట్రేషన్ పత్రాలను ప్రధాన నిందితులు తమ వద్దనే వెబ్ సైట్లో నమోదు చేసేవారు. ఇందుగాను ప్రధాన నిందితులు మిగితా వారికి పది శాతం నుండి 30శాతం వరకు కమిషన్ చెల్లించేవారు. ఈ కేసుకు సంబంధించి జనగామ, యాద్రాద్రి జిల్లాల్లో 1,080 పత్రాలకు సంబందించిన లావా దేవిల్లో నిందితులు మోసాలకు పాల్పడ్డారు. అలాగే ఈ రెండు జిల్లాలో జరిగిన ఈ కుంభకోణానికి సంబంధించి 22 కేసులు నమోదు కాబడ్డాయి. ఇందులో జనగామ జిల్లాలో 7కేసులు, యాదాద్రి జిల్లాలో 15 కేసులు నమోదు కాబడ్డాయని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ ముఠా పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏ. ఎస్పీ పండరి చేతన్. జనగామ ఇన్స్పెక్టర్ సత్యనారయణ రెడ్డి, రఘునాథ్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో ఇతర ఎస్.ఐలు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# సాంప్రదాయ సంస్కృతిని కాపాడుకుందాం

## మద్దిగట్ల సర్పంచ్ మేకల రాములుయాదవ్

ఇది కద నిజం: పెద్దమందడి మండల కేంద్రంలో మద్దిగట్ల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాల్గొన మహిళలకు ప్రతిభ కనబరిచిన వారికి సర్పంచ్ మేకల రాములుయాదవ్ గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ..ముగ్గుల పోటీలలో పాల్గొని విజయవంతం చేసిన మహిళలకు,నిర్వాహకులకుప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు,సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడుతూ గ్రామ ఐక్యతను పెంపొందించిన రంగు రంగుల ఈ ముగ్గుల పోటీలు భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలుచేసుకుందామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అనసూయపై కామెంట్స్

## జర్నలిస్టులు సహా 72 మందిపై కేసు

టాలీవుడ్ ప్రముఖ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ మరోసారి వార్తల్లో నిలిచారు, తనపై జరుగుతున్న ఆన్‌లైన్ వేధింపులు, మార్ఫింగ్ ఫోటోలు అసభ్యకర ప్రచారానికి వ్యతిరేకంగా ఆమె చట్టపరమైన పోరాటానికి దిగారు. తన పరువుకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తున్నారంటూ అనసూయ ఏకంగా 42 మందిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇందులో సినీ నిర్మాతలు, జర్నలిస్టులు, టీవీ ఛానెళ్ల యాంకర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఉండటం గమనార్హం. తాజా సమాచారం ప్రకారం, సైబర్ క్రైమ్ పోలీసులు ఈ వ్యవహారంలో మొత్తం 73 మందిపై కేసులు నమోదు చేశారు.

అనసూయ పేర్కొన్న ప్రకారం, కేవలం విమర్శలతో ఆగకుండా ఆమె వ్యక్తిత్వాన్ని హననం చేసేలా ఏఐ ఉపయోగించి సృష్టించిన అసభ్యకరమైన వీడియోలు, మార్ఫింగ్ ఫోటోలను వైరల్ చేశారు. లైంగిక, క్రిమినల్ బెదిరింపులతో సహా ఆమె జీవనోపాధిని, ప్రజా జీవితంలో భద్రతను దెబ్బతీసేలా ప్రవర్తించడం వంటి విషయాలను ఆమె కేసులో ప్రస్తావించారు. అనసూయ ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) లోని కఠినమైన సెక్షన్లతో పాటు ఐటీ చట్టం కింద కేసులు నమోదు చేశారు. బిఎన్ఎస్ సెక్షన్లు: 75, 79, 336(4), 351, 356, ఐటీ చట్టం: 66-ఈ, 67 సెక్షన్ల కింద ఎఫ్.ఐ.ఆర్ నమోదైంది. ఈ వివాదంపై సింగర్ చిన్మయి శ్రీపాద ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ వేధింపులకు పాల్పడిన వారిలో రాజకీయ నాయకులు కూడా ఉన్నారని ఆమె ఆరోపించారు, ముఖ్యంగా కాంగ్రెస్ నాయకురాలు బొజ్జ సంధ్యా రెడ్డి, పలువురు న్యూస్ యాంకర్లు అనసూయను కించపరిచేలా వ్యవహరించారని మండిపడ్డారు. మహిళా రక్షణపై చిత్తశుద్ధి ఉంటే సంధ్యా రెడ్డి లాంటి వారిని పార్టీలో ఉంచుకోవద్దని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు.



# బిచ్చగాడు పాత్రలో విజయ్ సేతుపతి

టాలీవుడ్ డైనమిక్ దర్శకుడు పూరి జగన్నాథ్ తమిళ విలక్షణ నటుడు, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతితో మూవీ చేస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ చాలా కాలం క్రితమే ప్రారంభం అయ్యింది. తాజాగా సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ క్రేజీ సినిమా నుంచి విజయ్ సేతుపతి ఫస్ట్ లుక్ అండ్ టైటిల్ ను మేకర్స్ విడుదల చేశారు.

అయితే, ఈ సినిమాకు స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్ అనే డిఫరెంట్ టైటిల్ ను మేకర్స్ ఫిక్స్ చేశారు. ఇక, ఈ పోస్టర్ లో విజయ్ సేతుపతి చేతిలో కత్తితో కనిపించాడు. ఇక్కడ విశేషం ఏమిటంటే ఈ మూవీలో విజయ్ ఓ బిచ్చగాడి పాత్రను పోషిస్తున్నాడు. దీంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెరిగాయి. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ ప్రకటించే అవకాశం ఉంది.

ఇక, ఎక్స్ వేదికగా హీరోయన్ చార్మి కౌర్ ఓ పోస్ట్ పెట్టారు. అందులో మక్కల్ సెల్వన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మీ అంకితభావాన్ని దగ్గరగా చూడటం ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటుంది. మీరు చేసే ప్రతి పనిలో నిజాయితీగా ఉంటారని తెలిపింది. #SLUMDOG - 33 టెంపుల్ రోడ్ మనందరికీ ఒక చిరస్మరణీయ ప్రాజెక్ట్ అవుతుంది అని చార్మి వెల్లడించింది.




# మెగా డాటర్ నిహారికకు మళ్లీ పెళ్లి

## చర్చనీయాంశంగా మారిన ఇన్‌స్టా పోస్ట్!

మెగా డాటర్ నిహారిక కు పెళ్లి పెద్దగా అచ్చిరాకపోవడంతో కొద్ది రోజులకే విడాకులు తీసుకుని విడిపోయింది. ఆ తర్వాత నిర్మాతగా ఇండస్ట్రీకి రీఎంట్రీ ఇచ్చింది. ఇప్పటికే నిర్మాతగా.. 'కమిటీ కుర్రాళ్లు' చేయగా.. ఈ మూవీ బాక్సాఫీసు ఘన విజయం సాధించింది. ప్రస్తుతం ఆమె నిర్మాతగా జీ స్టూడియోస్ బ్యానర్‌పై రాబోతున్న ప్రాజెక్ట్ 'రాకాస'. సంగీత్ శోభన్ హీరోగా నటిస్తుండగా..



నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. నిహారిక నిర్మాగతానే.. కాకుండా నటిగానే రాణించాలనే ప్రయత్నాలు చేస్తోంది. అలాగే సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ నిత్యం హాట్ ఫొటోలు షేర్ చేస్తోంది.అలాగే తనను ట్రోల్ చేస్తున్న వారికి స్ట్రాంగ్ కౌంటర్లు ఇస్తోంది. ఇదిలా ఉంటే.. తాజాగా, నిహారిక ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. దీంతో ఆమె మళ్లీ పెళ్లి చేసుకోబోతుందన్న చర్చ మొదలైంది. ఇక ఆ ఫొటోల్లో రాణి కలర్ ఓణి, తెలుపు లంగాతో సంప్రదాయ లుక్‌లో అందరినీ మెస్మరైజ్ చేస్తోంది. ఈ పోస్ట్‌కు "గమనించే లోగా.. గమకించే రాగాన.. ఏదో వీణ లోన మోగేనా" అనే క్యాప్షన్ జత చేసింది. ఇక ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు కొందరు వావ్, సూపర్‌గా ఉన్నావని కామెంట్లు చేస్తుండగా.. మరికొందరు మాత్రం మళ్లీ పెళ్లి చేసుకుంటావ్.. నీ బాబు ఎప్పుడు చేస్తాడు? అని అంటున్నారు. మొత్తానికి నిహారిక పోస్ట్‌తో పెళ్లి చర్చలు మొదలయ్యాయి.

# 4 రోజులు.. 200 కోట్లు..

## మెగా మాస్ ఆన్ డ్యూటీ!

మెగాస్టార్ చిరంజీవి బాక్సాఫీస్ వద్ద తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్న సంగతి తెలిసిందే. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'మన శంకర వర ప్రసాద్ గారు' చిత్రం సంక్రాంతికి రిలీజై, కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. విడుదలైన కేవలం 4 రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 200 కోట్ల గ్రాస్ మార్కును దాటి సరికొత్త రికార్డులను నెలకొల్పింది. పండుగ పూట చిరంజీవి మార్క్ వినోదం తోడవ్వడంతో థియేటర్ల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు క్యూ కడుతున్నారు. కేవలం 4 రోజుల్లోనే 200 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి మెగాస్టార్ స్టామినాను నిరూపించింది. 'బుక్ మై షో'లో ఈ చిత్రం అత్యంత వేగంగా 20 లక్షల టికెట్ల సేల్స్ సాధించిన రీజనల్ సినిమాగా రికార్డు సృష్టించింది.

నాలుగో రోజు కలెక్షన్లు మొదటి రోజు కలెక్షన్లతో సమానంగా ఉండటం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ఒక్క గురువారమే దాదాపు 4.24 లక్షల టికెట్లు అమ్ముడయ్యాయి. చాలా కాలం తర్వాత చిరంజీవి తనదైన శైలిలో కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను అలరిస్తున్నారు. అనిల్ రావిపూడి కథనంలో వినోదం, ఎమోషన్స్ సమపాళ్లలో ఉండటంతో సినిమాకు రిపీట్ ఆడియన్స్ పెరుగుతున్నారు. అదనపు షోలు, మరిన్ని స్క్రీన్లు పెంచినప్పటికీ, చాలా చోట్ల 'హౌస్‌ఫుల్' బోర్డులే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కనుమ రోజున అన్ని ఏరియాల్లో టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. సినిమాలో విక్టరీ వెంకటేష్ స్పెషల్ అప్పీరెన్స్, నయనతార నటన సినిమాకు అదనపు బలాన్నిచ్చాయి. లాంగ్ వీకెండ్ ముగిసినా, సినిమా జోరు చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద మరిన్ని మైలురాళ్లను అధిగమించడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రభాస్ 'రాజా సాబ్' వంటి పెద్ద సినిమాలతో పోటీ ఉన్నప్పటికీ, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా అగ్రస్థానంలో నిలుస్తోంది.

